క్లుప్తంగా

ఆయుర్వేదంతో మెరుగైన ఆరోగ్యం

రేగిడి: ఆయుర్వేద మందుల వినియోగంతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. సోమవారం మండలంలోని ఖండ్యాం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిని సందర్శించిన ఆయన ఏయే రకాల మందులు అందుబాటులో ఉన్నాయో వైద్యాధికారి సునీల్‌కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేద మందులు వాడేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని సదరు వైద్యాధికారి వివరించారు. కార్యక్రమంలో కె.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తెర్లాం: అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం సాహితీ ఫార్మా కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన ఉప్పాడ తిరుపతిరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు పరామర్శించారు. సోమవారం మండలంలోని కొరటాం గ్రామంలోని తిరుపతిరావు ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బి.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

వర్షాల కోసం మహాజలాభిషేకం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాజాం: వర్షాలు కురవాలని మండలంలోని ఆగూరులో ఎండల మల్లిఖార్జునేశ్వరస్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి మహాజలాభిషేకం చేస్తూ సకాలంలో వర్షాలు పడి, పంటలు బాగా పండేలా చూడాలని భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.అనూష, రాజాం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీదేవిగా గాయత్రి మాత దర్శనం



ప్రత్యేకాలంకరణలో గాయత్రి అమ్మవారు

రాజాం సిటీ: స్థానిక చీపురుపల్లి రోడ్డులో వెలసిన గాయత్రిమాత ఆలయంలోని అమ్మవారు శాకంబరీదేవిగా సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. గురుపౌర్ణమి సందర్భంగా వివిధ కూరగాయలతో అమ్మవారిని అలంకరించామని, మూడు రోజుల పాటు ఇదే అవతారంలో అమ్మవారు కొలువై ఉంటారని, భక్తులు దర్శించుకోవచ్చని ఆలయ ప్రధానార్చకులు జగదీష్ శర్మ తెలిపారు.

విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం

- జగనన్న అమ్మఒడి కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి



అమ్మఒడి పథకం చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బాడంగి: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న అమ్మఒడి పథకం నాలుగో విడత నిధుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మండలానికి సంబంధించిన అమ్మఒడి పథకం చెక్కును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా అనేక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. తరగతి గదులను ఆధునీకరించడంతో పాటు గతంలో పాఠశాలలో లేని మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు జగనన్న విద్యాకానుక పథకం కింద ఉచితంగా స్కూల్ బ్యాగు, యూనిఫాం, బెల్టు, బూట్లు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తున్నారన్నారు. అలాగే ఏటా జగనన్న అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. అమ్మఒడి పథకం కింద ఈ నాలుగేళ్లలో మండలంలోని విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు రూ.32.76 కోట్లు బదిలీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ పేద విద్యార్థికి చదువు భారం కాకూడదనే ఆయన జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక వంటి అనేకానేక పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి.సత్యనారాయణ, ఎంపీపీ బి.గౌరి, జెడ్పీటీసీ పి.రామారావు, వైస్ ఎంపీపీ బి.రమేష్, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ ఎం.శంకరరావు, ఎంపీటీసీ డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎ.రఫీజాన్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ–2 రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ అడ్రస్ గల్లంతవ్వడం ఖాయం

- ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు

రామభద్రపురం: వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘోరపరాభవం, ఆ తర్వాత ఆ పార్టీ అడ్రస్ గల్లతవ్వడం ఖాయమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లో పార్టీ పట్ల మరింత ఆదరణను పెంచాయన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్న సుపరిపాలనకే జనం జేజేలు పలుకుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే మళ్లీ తిరుగులేని విజయమని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మేనిఫెస్టోలోని దాదాపు 99 శాతం హామీలు అమలు చేయడంతో దేశం మొత్తం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని, అర్హతే ప్రామాణికంగా కుల, మత, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. 2024లో బొబ్బిలి నియోజకవర్గం గెలుపుతోనే వైఎస్సార్ సీపీ 175కి 175 అసెంబ్లీ సీట్లు గెలవడం ప్రారంభమవుతుందని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయులు, పీఏసీఎస్ చైర్మన్ కె.చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సింహాచలంనాయుడుపాల్గొన్నారు.

రూ.10 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు



చాటాయివలసలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రేగిడి: మండలంలోని చాటాయివలస గ్రామ సచివాలయం పరిధిలో రూ.10 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ కరణం లక్ష్మి, ఎంపీటీసీ పాగిరి అప్పలనాయుడు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు కరణం గోవిందరావు, పంచాయతీ కార్యదర్శులు రాజేంద్ర, గోవిందరావుపాల్గొన్నారు.

పక్కాగా 'జగనన్న గోరుముద్ద' అమలు

తెర్లాం: పక్కాగా జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయాలని, లేకపోతే చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని మండల విద్యాశాఖాధికారి జె.త్రినాధరావు అన్నారు. మండలంలోని పెరుమాళి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం వంటలను ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన వంటకాలు రుచి, శుచిగా ఉన్నదీ లేనిదీ చూశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని, మెనూలో లోపాలు ఉంటే సహించేది లేదన్నారు. అనంతరం పాఠశాల రికార్డులు, మరుగుదొడ్లు, విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు.

భారీ వర్షం

రామభద్రపురం: మండల కేంద్రంలో సోమవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటలకు ఒక్కసారిగా మారిపోయి, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. అంతవరకు మండుటెండల కారణంగా ఉక్కపోతతో విసిగిన ప్రజలు వర్షంతో వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు.

'స్పందన' సమస్యలు పరిష్కరించాలి



తెర్లాం: వినతిపత్రం స్వీకరిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ



రామభద్రపురం: సూచనలిస్తున్న ఎంపీడీఓ రమామణి

తెర్లాం: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన(జగనన్నకు చెబుదాం) కార్యక్రమం దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించగా, కుమ్మరిపేటకు చెందిన నైదాన హరీష్ ఇంటిపై ప్రమాదకర రీతిలో వేలాడుతున్న విద్యుత్‌తీగలు తొలగించాలని కోరారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని, ఫిర్యాదుదారుల సంతోషమే లక్ష్యంగా ప్రతీ అధికారి పనిచేయాలని సూచించారు.

రాజాం: స్పందన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎంపీడీఓ బాసూరి శంకరరావు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో స్పందన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ సాయిరాం, ఏపీఎం దధికుమార్, పీఆర్ జేఈ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: గడువులోగా స్పందన సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ రమామణి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలు స్పందన ద్వారా పెట్టుకున్న అర్జీలను గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఒకవేళ ఏ కారణం చేతనైనా సమస్య పరిష్కారం కాకపోతే ఆ కారణాన్ని అర్జీదారుడికి తెలియజేయాలన్నారు. సూపరింటెండెంట్ అక్కారావు, ఈఓపీఆర్‌డీ వెంకటరమణ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రంలో సుపరిపాలన

- ఎమ్మెల్యే కంబాల జోగులు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రేగిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని కొమెర గ్రామంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన దేశంలో ఎక్కడా లేని సంక్షేమం, అభివృద్ధిని ఆయన చేసి చూపిస్తున్నారన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న తీరు ఎంతో ఆదర్శనీయమన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ఆయన పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఆయన తన ఐదేళ్ల పాలనలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాధన కోసం గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చారన్నారు. ప్రతీ పేద విద్యార్థి తాను కోరుకున్న విద్యను అందిస్తున్నారన్నారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా, కులం, మతం చూడకుండా అన్ని వర్గాల అభివృద్ధిని ఆయన ఆకాంక్షిస్తూ అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. పరిపాలనలో ఆయనదో ప్రత్యేకమైన శైలి అని నిరూపించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతం అభివృద్ధి చెందేలా ఆయన చేపడుతున్న పోర్టులు, విమానాశ్రయాల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు వంటివి చేస్తున్నారన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ సీఎం జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వి.జగన్‌మోహనరావు, సర్పంచ్ పి.లక్ష్మంనాయుడు, ఎంపీటీసీ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి



మహిళకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని కొరటాం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, నవరత్నాల పథకాలతో పాటు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా గడిచిన నాలుగేళ్లలో రూ.3 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో డీబీటీ, నాన్ డీబీటీ విధానం ద్వారా జమ చేశారని పేర్కొన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఆ పార్టీ జన్మభూమి కమిటీల సిఫార్సుల మేరకే ప్రభుత్వ పథకాలు అందేవన్నారు. ఇప్పుడు అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకం అందేలా చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. కార్యక్రమంలో పార్టీ బొబ్బిలి, తెర్లాం మండలాల అధ్యక్షులు ఎస్. వేణుగోపాలనాయుడు, ఎస్.బాబ్జీరావు, ఎంపీపీ ఎస్.ఉమాలక్ష్మి, ఎంపీటీసీ ఎస్.నాగమణి, ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ, తహసీల్దార్ డి.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కంబాల జోగులు



జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జోగులు

రేగిడి: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సోమవారం మండలంలోని ఖండ్యాం, కొమెర గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు అర్హులకు పథకాలు, అవసరమైన వారికి జనన, మరణ, కుల, ఆదాయం వంటి 11 రకాల ధ్రువపత్రాలు అందించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి, ప్రజలకు ఏ సేవలు కావాలో అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్‌మోహనరావు, సంకిలి ఎంపీటీసీ ఎం.శ్రీనివాసరావు, తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి, ఎంపీడీఓ బి.నాగమణి, సర్పంచ్‌లు ముత్యాలమ్మ, లక్ష్మంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఉపాధి పనులు కల్పించాలి

రాజాం సిటీ: ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలస గ్రామ మహిళలు కోరుతున్నారు. ఇదే విషయమై మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం బైఠాయించి, నిరసన తెలిపారు. గ్రామంలోని చాలా మంది కూలీలు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, సంతకవిటి మండలంలో ఉన్న తమ గ్రామాన్ని రాజాం మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఉపాధికి దూరమయ్యామని వాపోయారు. తమ గ్రామంను మున్సిపాలిటీ పరిధి నుంచి తప్పించి, ఉపాధి పనులుకల్పించాలన్నారు.

అనుమతి లేని వసతిగృహాలను మూసివేయండి

బొబ్బిలి: ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నిర్వహిస్తున్న వసతిగృహాలను మూసివేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి హరికృష్ణ కోరారు. ఇదే విషయమై మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డోల రాజేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దగ్గర నుంచి అధికంగా ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్నా

బొబ్బిలి: తమకు ప్రభుత్వం చెల్లించిన కూలిచార్జీలు తక్షణమే చెల్లించాలని హమాలీలు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై స్థానిక ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతేడాది తెర్లాం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పనిచేసిన హమాలీలకు సంబంధించిన చార్జీలను ప్రభుత్వం విడుదల చేసిందని, అయినా అధికారులు తమకు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సీజన్లకు సంబంధించిన చార్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇన్‌చార్జ్ ఆర్‌డీఓకు వినతిపత్రం అందజేశారు.

తాలాడలో 'ఫ్యామిలీ డాక్టర్'

సంతకవిటి: మండలంలోని తాలాడ గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వైద్యుడు యు.నాగేంద్రప్రసాద్ ఆరోగ్య సిబ్బందితో కలిసి, ఇంటింటికీ వెళ్లి రోగులకు వైద్య సేవలు అందజేశారు. సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు

వంగర: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో సమావేశమైన ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా అమలు చేసి, ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



మెంటాడ: షిర్డీసాయిబాబా ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



బొబ్బిలిలో షిర్డీసాయి మందిరంలో భక్తుల పూజలు



రామభద్రపురం షిర్డీసాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి, ఎంపీపీ లక్ష్మణరావు



రాజాం: వికాస తరంగణి కార్యాలయంలో గురువు రమణ మూర్తిని సత్కరిస్తున్న శిష్యులు



రేగిడి: దత్తపీఠంలో గురుపౌర్ణమి విశిష్టతను వివరిస్తున్న పరమానంద గురూజీ



సంతకవిటి: మందరాడలో యోగా గురువులను సత్కరిస్తున్న దృశ్యం



వంగర: రుషింగి షిర్డీసాయి మందిరంలో పూజలు



సంతకవిటి: రంగారాయపురం షిర్డీసాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏటా ఆషాఢమాసంలో శుక్లపక్షంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా పరిగణిస్తారు. వేదవ్యాసుడు తన మహాభారతం రచన ద్వారా ప్రపంచానికి జ్ఞానం అందించారని, ఆయనను తొలి గురువుగా భావించి, ఆయన జన్మదినం నాడు గురువులను పూజిస్తుండడం సంప్రదాయంగా వస్తోంది. షిర్డిసాయిబాబా కూడా తన బోధనలతో ప్రజలను చైతన్యం చేశారని ఆయనను కూడా ఇదే రోజున పూజిస్తుండడం విశేషం. అజ్ఞానమనే అంధకారం తొలగించి, మనకు జ్ఞానం ప్రసాదించిన వారే గురువులని గురువు అనే మాటకు ఉన్న అసలైన అర్థాన్ని, గురుపౌర్ణమి విశిష్టతను వక్తలు వివరించారు.

–సాక్షి నెట్‌వర్క్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

బొబ్బిలి / రాజాం

9951602891, 9010133309

Office mail : vzmadvt@gmail.com